రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం :

గానం :

# 64. అదిగో ! మంత్రాలయం

ప॥ అదిగో అదిగో - మంత్రాలయం

అదిగో చూడుము - దేవాలయం

అదె తుంగభద్ర - అదె యోగముద్ర

అదె రాఘవేంద్రుని మహిమాలయం ॥అదిగో॥

చ॥1 జగతిని ధర్మం నిలపగ నెంచి - శ్రితజన క్షేమం ఆశించి

ప్రహ్లాదుడై - మరల వ్యాసరాయడై - తుదకు రాఘవేంద్రుడై

అవతరించిన శంకు కర్ణుడను - భక్తుని పావన బృందావనం ॥అదిగో॥

చ॥2 తిరుపతి వెంకన్న దివ్యవరం

తిమ్మణ్ణ గోపాలు గర్భఫలం

మధ్వ మహాజ్ఞాన పరిమళం

వేంకట నాథుడు - రాఘవేంద్రుని

తపోవనం - అదె పుణ్య స్థలం ॥అదిగో॥

చ॥3 పేదకు పెన్నిధి నిచ్చిన దాత - మృతునకు జీవం పోసిన ధాత

కల్పవృక్షమై - కామధేనువై - భక్తుల కోర్కెలు తీర్చే నేత

అతడే అతడే ఆ స్వామి - అదె రాఘవేంద్రుని - సురభూమి ॥అదిగో॥